# అబద్ధాలు నమ్మకండి.. అభివృద్ధినే చూడండి

**అధికారం కోసమే ప్రతిపక్షాల ఆరోపణలు ● ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ అభ్యర్థి లాస్యనందిత**

కంటోన్మెంట్/మారేడ్‌పల్లి/బొల్లారం, నవంబర్ 20: 'అధికారం కోసమే ప్రతిపక్షాలు ఆరోపణలు చేస్తున్నాయని.. ఆ పార్టీల నాయకులు చెప్పే అబద్ధాలను నమ్మకండి.. తొమ్మిదిన్నర ఏండ్లలో బీఆర్‌ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధి చూడండి'.. అని కంటోన్మెంట్ బీఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి లాస్యనందిత పిలుపునిచ్చారు. రెండో వార్డు రసూల్‌పురాలోని ఇందిరమ్మనగర్, హనుమాన్ టెంపుల్ లైన్‌తో పాటు పలు ప్రాంతాల్లో మార్కెట్ మాజీ చైర్మన్ టీఎన్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో లాస్యనందిత పాల్గొని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరిస్తూ, ఇంటింటా ఓట్లు అభ్యర్థించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కేసీఆర్ సారథ్యంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల్లో ఒక్కటైనా కాంగ్రెస్, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అమలు చేస్తున్నారా.. అని ప్రశ్నించారు. ప్రత్యేక రాష్ట్ర సాధనలో ఉద్యమం చేయని ప్రతిపక్ష పార్టీల నాయకులు, ఇప్పుడు అధికారం కోసం మాత్రమే పోటీపడుతున్నారని ఆరోపించారు. దివంగత ఎమ్మెల్యే సాయన్న కంటోన్మెంట్‌లో చేసిన అభివృద్ధిని చూసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రచారంలో రెండవ వార్డు అధ్యక్షుడు కుమార్ ముదిరాజ్, మార్కెట్ పాలకమండలి సభ్యులు దేవులపల్లి శ్రీనివాస్, జంగిలి రాజు, ఆంజనేయులు, నర్సింహ, గౌస్, జిలానీ, ప్రకాశ్, ప్రవీణ్, సురేష్, నాగరాజ్, భాస్కర్ పాల్గొన్నారు.

**వెస్ట్ మారేడ్‌పల్లిలో..**

కంటోన్మెంట్ బీఆర్‌ఎస్ అభ్యర్థి జి. లాస్యనందితకు మద్దతుగా సోమవారం బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు, మారేడ్‌పల్లి సుబ్రహ్మణ్య స్వామి ఆలయం చైర్మన్ సి. సంతోష్ యాదవ్ ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మోండా డివిజన్ లోని వెస్ట్ మారేడ్‌పల్లి, రాజీవ్ సొసైటీ కాలనీ, నెహ్రూనగర్ తదితర ప్రాంతాల్లో బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటికీ తిరుగుతూ..బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను వివరిస్తూ..కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్‌ఎస్ అభ్యర్థి లాస్యనందితను గెలిపించాలని ఓటర్లను సి. సంతోష్ యాదవ్ అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు నారాయణ, వేణు, రాము తదితరులు పాల్గొన్నారు.



ఇందిరమ్మనగర్‌లో చేపట్టిన ఇంటింటి ప్రచారంలో భాగంగా కారు గుర్తుకే ఓటు వేయాలని మహిళను కోరుతున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి లాస్యనందిత, పార్టీ నాయకులు



బోయిన్‌పల్లి చిన్నతోకట్టలో ప్రచారంలో భాగంగా బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డిని ఆశీర్వదిస్తున్న వృద్ధురాలు



తిరుమలగిరి వనిత ఎన్‌క్లేవ్‌లో ఇంటింటికీ తిరిగి బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టో అందజేస్తూ ఓటు అభ్యర్థిస్తున్న వార్డు అధ్యక్షుడు తేజ్‌పాల్,బీఆర్‌ఎస్ నాయకులు

### బీఆర్ఎస్ తోనే అభివృద్ధి సాధ్యం

బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని ఏడో వార్డు బీఆర్‌ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు తేజ్‌పాల్ అన్నారు.తిరుమలగిరి ఎస్పీ కాలనీ,వనిత ఎన్‌క్లేవ్‌లో బీఆర్‌ఎస్ అభ్యర్థి లాస్య నందితకు మద్దతుగా తేజ్‌పాల్,బీఆర్‌ఎస్ నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి కరప్రతాలు పంచుతూ.. ఎన్నికల ప్రచారం చేపట్టారు.బీఆర్‌ఎస్ అభ్యర్థి లాస్య నందిత కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పవన్, రవి, లారెన్స్,శ్రీధరన్,శాంతమూర్తి,మేరీ,వీరమణి, సునీత, రాధ,రాజేశ్వరి, కురుమయ్య పాల్గొన్నారు



హనుమాన్ టెంపుల్ లైన్‌లో ఇంటింటి ప్రచారంలో వృద్ధుడిని ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి లాస్యనందిత



వెస్ట్ మారేడ్‌పల్లిలోని రాజీవ్ సొసైటీ కాలనీలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు సి. సంతోష్ యాదవ్, బీఆర్‌ఎస్ నాయకులు

## కాంగ్రెస్, బీజేపీలకు ప్రజాక్షేత్రంలో శిక్ష తప్పదు

- సీఎం కేసీఆర్ సభ, మంత్రి కేటీఆర్ రోడ్డు షోను విజయవంతం చేయాలి
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లాస్యనందిత



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి లాస్యనందిత

కంటోన్మెంట్, నవంబర్ 20: ఈనెల 25న సీఎం కేసీఆర్ బహిరంగ సభతో పాటు నేడు మంత్రి కేటీఆర్ రోడ్డు షోకు గులాబీశ్రేణులు, ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కంటోన్మెంట్ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లాస్యనందిత పిలుపునిచ్చారు. మస్తాన్ హోటల్ సెంటర్‌తో పాటు పికెట్ చౌరస్తాలో రోడ్డు షో ఉంటుందన్నారు. సోమవారం కేజేఆర్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో లాస్యనందిత మాట్లాడుతూ అన్ని వార్డుల్లో బీఆర్‌ఎస్ పార్టీకి జనం బ్రహ్మరథం పడుతున్నారని చెప్పారు. అనంతరం కంటోన్మెంట్ బీఆర్‌ఎస్ పార్టీ ఎన్నికల ఇన్‌చార్జి ఎంఎన్ శ్రీనివాస్ మాట్లాడుతూ జెండా ఏంటో, ఎజెండా ఏంటో తెలియని వ్యక్తులు బీఆర్‌ఎస్ పార్టీపై చవకబారు విమర్శలు మానుకోవాలని హెచ్చరించారు. పూటకో పార్టీ, రోజుకో జెండా మార్చే నాయకులు గులాబీ పార్టీ అభ్యర్థిపై విమర్శలు చేయడమేంటని ప్రశ్నించారు. దివంగత ఎమ్మెల్యే సాయన్న మచ్చలేని నాయకుడని అలాంటి నాయకుడి కుటుంబంపై పసలేని ఆరోపణలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. ఎవరెన్ని కుట్రలు చేసినా అభివృద్ధి, సంక్షేమమే తమ ఎజెండా అని ఎంఎన్ శ్రీనివాస్ స్పష్టం చేశారు. కంటోన్మెంట్ బోర్డు మాజీ సభ్యులు జక్కుల మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాక్షేత్రంలో తేల్చుకోలేక కొందరు నేతలు నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. బీఆర్‌ఎస్ గెలుపు ఖాయమైపోవడంతో.. కొందరు నాయకులు ఓటమి భయంతో ఇష్టానుసారం మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. నలుగురు నాయకులు ఏకమైనా.. 40 మంది ఏకమైనా కంటోన్మెంట్‌లో గెలిచేది బీఆర్‌ఎస్సేనని జక్కుల మహేశ్వర్ రెడ్డి స్పష్టం చేశారు. సమావేశంలో బోర్డు మాజీ సభ్యులు పాండు యాదవ్, సీనియర్ నాయకులు దేవేందర్, టీఎన్ శ్రీనివాస్, నర్సింహ ముదిరాజ్, ఖదీరవన్, ముప్పిడి గోపాల్ పాల్గొన్నారు.

## నీటి సమస్యలు లేకుండా చర్యలు



జూబ్లీహిల్స్,నవంబర్ 20: కలుషిత నీటి సమస్యలు.. లో ప్రెషర్ లేకుండా చర్యలు తీసుకుంటున్నామని జలమండలి డివిజన్-6 జనరల్ మేనేజర్ ఎస్.హరిశంకర్ పేర్కొన్నారు. సోమవారం యూసుఫ్‌గూడ డివిజన్ లక్ష్మీనరసింహనగర్‌లో తాగునీటి సరఫరాను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా బస్తీల్లో నీటి నాణ్యతను పరిశీలించి బస్తీలలో క్లోరిన్ తనిఖీలు నిర్వహించారు. ఆయా ప్రాంతాల్లో జలమండలి ఆధ్వర్యంలో చేపడుతున్న నీటి సరఫరాపై ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ డీజీఎం వాహబ్, ఎల్లారెడ్డిగూడ మేనేజర్ శ్యామ్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.





కార్తికమాసం మొదటి సోమవారం కావడంతో సికింద్రాబాద్‌లోని గణేశ్ దేవాలయంలో భక్తులు అధిక సంఖ్యల్లో పాల్గొని సామూహిక సత్యనారాయణ పూజలు నిర్వహించారు.

